ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 04.03.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బడ్జెట్ అనంతరం జరిగే మూడు వెబినార్లలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా పాల్గొంటారు.
2. మన దేశ పర్యటనలో ఉన్న బెల్జియం యువరాణి ఆస్ట్రిడ్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమవుతారు.
3. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు యునైటెడ్ కింగ్‌డమ్, ఐర్లాండ్‌లలో రెండు రోజుల పర్యటనకు బయలుదేరి వెళుతున్నారు.
4. దేశవ్యాప్తంగా వారం రోజుల పాటు జన్ ఔషధి దివస్ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

---------------------------

**PM-WEBINAR**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బడ్జెట్ అనంతరం వేరు వేరు చోట్ల జరిగే మూడు వెబినార్లలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా పాల్గొంటారు. ఈ వెబినార్లు MSME వృద్ధికి, మ్యానుఫ్యాక్చరింగ్, ఎగుమతులు, అణుశక్తి మిషన్లు, నియంత్రణ, పెట్టుబడి, సులభతర వ్యాపారం వంటి సంస్కరణలకు ఒక ఇంజిన్ గా దోహదపడుతాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రసంగిస్తారు. ఈ వెబినార్లలో

ప్రభుత్వ అధికారులు, వాణిజ్యవేత్తలు, వాణిజ్య నిపుణులు మన దేశ పారిశ్రామిక, వాణిజ్య, ఇంధన వ్యూహాలపై చర్చిస్తారని మా ఆకాశవాణి ప్రతినిధి తెలియజేస్తున్నారు. ఈ చర్చలలో విధానాల అమలు, పెట్టుబడి సులభతరం, సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయడంపై దృష్టి సారిస్తారు.

**NSD**

-------------------

**MORN. PM BELGIUM PRINCESS**

మన దేశ పర్యటనలో ఉన్న బెల్జియం యువరాణి ఆస్ట్రిడ్, ఈరోజు న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమవుతారు. ఆస్ట్రిడ్ ఈ నెల 8 వరకు మన దేశ పర్యటనలో ఉంటారు. బెల్జియం రక్షణ మంత్రి థియో ఫ్రాంకెన్‌తో కలిసి యువరాణి ఆస్ట్రిడ్ నిన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలుసుకున్నారు. రెండు దేశాల మధ్య రక్షణ పారిశ్రామిక సహకారాన్ని పెంపొందించడానికి మార్గాలపై వారు చర్చించారు. రక్షణ రంగంలో బెల్జియన్ పెట్టుబడులను రక్షణ మంత్రి స్వాగతించారు. బెల్జియం కంపెనీలు భారతదేశంలో విస్తరించవచ్చని తద్వారా భారతీయ విక్రేతలను తమ సరఫరా గొలుసులలోకి అనుసంధానించడంలో ముఖ్యమైన పాత్ర పోషించవచ్చని రాజ్ నాథ్ సింగ్ సూచించారు.

**NSD**

-------------------

**WORLD WILDLIFE DAY**

భూమిపై ఉన్న జీవవైవిధ్యాన్ని పరిరక్షించే బాధ్యతలను నెరవేరుస్తామని ప్రతి

ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. నిన్న ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ సందర్భంగా ఆయన ఒక సందేశం ఇస్తూ... భావి తరాల కోసం పర్యావరణాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. వన్యప్రాణి సంరక్షణ విషయంలో మన దేశం గట్టిగా కృషి చేస్తోందని అన్నారు.

**-----------బైట్ మోదీ---------**

ఈ సందర్భంగా కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ మాట్లాడుతూ... భూమిపై ప్రతి ప్రాణికి తనకంటూ ఒక పాత్ర ఉందని భూగ్రహాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.

**NSD**

------------------

**JAISHANKAR-UK**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు యునైటెడ్ కింగ్‌డమ్, ఐర్లాండ్‌లలో పర్యటనకు బయలుదేరి వెళతారు. ఈ పర్యటన సందర్భంగా జైశంకర్ యూకే విదేశాంగ మంత్రి డేవిడ్ లామీతో చర్చలు జరుపుతారు. అనేక మంది ప్రముఖులను కలుస్తారు. ఇరువురు నేతలు భారత్, యుకె సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇరు దేశాల మధ్య రక్షణ, భద్రత, వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యం, విద్య, ప్రజల నుండి ప్రజలకు సంబంధాలు వంటి విభిన్న రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలు బలపడ్డాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఐర్లాండ్‌లో రెండు రోజుల పర్యటన సందర్భంగా డాక్టర్ జైశంకర్ ఐరిష్ విదేశాంగ మంత్రి సైమన్ హారిస్

తదితర ప్రముఖులతో సమావేశమవుతారు. అలాగే ప్రవాస భారతీయులతో కూడా సమావేశమవుతారు. భారత్, ఐర్లాండ్ ల మధ్య ప్రజాస్వామ్య విలువలు, సాంస్కృతిక సంబంధాలు, పరస్పర ఆర్థిక వృద్ధి ఆధారంగా స్నేహపూర్వక, ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నాయి.

**NSD**

-------------------

**JAN AUSHADHI DIWAS**

దేశవ్యాప్తంగా వారం రోజుల పాటు జన్ ఔషధి దివస్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా మూడవ రోజున నిన్న ప్రధాన మంత్రి భారతీయ జన్ ఔషధి పరియోజన (PMBJP) గురించి అవగాహాన కల్పించారు. 30 రాష్ట్రాల్లోని 30 ప్రధాన నగరాల్లో బాల్ మిత్రల భాగస్వామ్యంతో ఈ దినోత్సవాన్ని జరుపుకొంటున్నారు. ఈ కార్యకలాపాల ద్వారా జన్ ఔషధి కేంద్రాలలో విక్రయిస్తున్న నాణ్యమైన జనరిక్ ఔషధాల గురించి పిల్లలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోషక ఉత్పత్తులను పిల్లలకు పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 15 వేలకు పైగా జన్ ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పథకం కింద, 2027 మార్చి 31 నాటికి దేశవ్యాప్తంగా 25 వేల జన్ ఔషధి కేంద్రాలను తెరవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**NSD**

-------------------

**PREZ-ALUMNI MEET**

పూర్వ విద్యార్థులు, పలువురు ప్రముఖులు, కార్పొరేట్ సామాజిక బాధ్యతను

నిర్వర్తించే వారితో కూడిన బృందం నిన్న రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకుంది. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడూతూ... నిజమైన దేశ సంపద ఆ దేశ ప్రజల చేతుల్లోనే ఉంటుందని అన్నారు. మన విద్యా వ్యవస్థలో శ్రేష్ఠతతో పాటు, సామాజిక సమ్మిళితత్వం, సున్నితత్వం కూడా ఒక ముఖ్యమైన అంశంగా ఉండాలని రాష్ట్రపతి సూచించారు. విజయవంతమైన వ్యక్తులు దాతృత్వాన్ని ప్రదర్శించినప్పుడు వారు యువతరానికి ఆదర్శమూర్తులుగా నిలుస్తారని, ఈ ఆధర్శాన్ని యువత అనుసరిస్తారని రాష్ట్రపతి ఆ బృందాన్ని ఉద్దేశించి చెప్పారు.

**NSD**

-------------------

**DR.MANMOHAN SINGH TRIBUTE (MUMBAI METRO)**

దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు మహారాష్ట్ర శాసనసభ ఉభయ సభలు ఘనంగా నివాళులర్పించాయి. అసెంబ్లీలో స్పీకర్ రాహుల్ నర్వేకర్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, శాసన సమితిలో చైర్మన్ రామ్ షిండే కూడా సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆర్థిక సరళీకరణకు నాంది పలికి, విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించిన ప్రఖ్యాత ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను నర్వేకర్ తన ప్రసంగంలో కొనియాడారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ విధానాలు భారతదేశంలో వ్యాపారం, పరిశ్రమలకు కొత్త దిశానిర్దేశం చేసినప్పటికీ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, ఆహార భద్రతా చట్టం వంటి పథకాలను ప్రవేశపెట్టడం ద్వారా ప్రజలతో సంబంధాలను మరింత బలోపేతం చేశారని ఆయన శ్లాగించారు. బడ్జెట్

సమావేశాల మొదటి రోజున, ఇటీవల మరణించిన ఇతర మాజీ సభ్యులకు కూడా ఉభయ సభలు నివాళులర్పించాయి. వారి జ్ఞాపకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు.

**NSD**

-------------------

**DEFENCE- REPORT**

భారత వైమానిక దళం (IAF) సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సాధికార కమిటీ నివేదికను రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ నిన్న న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సమర్పించారు. ఈ కమిటీ కీలకమైన రంగాలను గుర్తించి, భారత వాయుసేనకు కావలసిన స్వల్ప, మాధ్యమిక, దీర్ఘకాలిక సామర్థ్య మెరుగుదల లక్ష్యాల సాధనకు సిఫార్సులు చేసింది. ఏరోస్పేస్ రంగంలో 'ఆత్మనిర్భరత'ను పెంపొందించేందుకు అవసరమైన ప్రోత్సాహాన్ని పెంచాలని కూడా ఈ నివేదికలో పేర్కొన్నారు. సిఫార్సులను కాలానుగుణంగా అనుసరించాలని రక్షణ మంత్రి ఆదేశించారు. సాధికార కమిటీ చేసిన కృషిని రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా ప్రశంసించారు.

**---------- బైట్ రాజ్ నాథ్ సింగ్ -----------**

**NSD**

-------------------

**CRICKET- ICC CHAMPIONS TROPHY**

ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్‌లో భాగంగా ఈ మధ్యాహ్నం దుబాయ్‌లో జరిగే మొదటి సెమీఫైనల్‌లో భారత్, ఆస్ట్రేలియా తలపడతాయి. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభం కానుంది. ఆదివారం దుబాయ్‌లో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ 44 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. ఈ విజయంతో భారత్ గ్రూప్-దశలో తమ మూడు మ్యాచ్‌లను గెలిచి గ్రూప్ Aలో అగ్రస్థానంలో నిలిచింది. టోర్నమెంట్ రెండవ సెమీఫైనల్ రేపు లాహోర్‌లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతుంది. ఫైనల్ మ్యాచ్ ఆదివారం జరుగుతుంది.

**NSD**

-------------------

**MORN. BOLIVIA-KILLED**

బొలీవియాలో నిన్న ఉదయం హైవేపై ప్రయాణిస్తున్న ట్రక్కు బస్సును ఢీకొట్టిన ప్రమాదంలో కనీసం 31 మంది మరణించారు. మరో 22 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై పోలీసు ప్రతినిధి లింబర్ట్ చోక్ మాట్లాడుతూ, ట్రక్కు ఢీకొన్న తర్వాత బస్సు రోడ్డు నుంచి పక్కకు జారిపోయిందని, ట్రక్కు డ్రైవర్‌ను అరెస్టు చేశామని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతోంది.

**NSD**

-------------------

**WORLD HEARING DAY (MUMBAI METRO)**

ముంబైలోని అలీ యావర్ జంగ్ జాతీయ మూగ, వినికిడి లోపం అధ్యయన సంస్థ అయిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిజేబిలిటీస్ నిన్న

ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని నిర్వహించింది. ఈ సంవత్సరం 'మనస్తత్వాలను మార్చుకోవడం అందరికీ చెవి, వినికిడి రక్షణను కల్పించడానికి మిమ్మల్ని మీరు శక్తివంతం చేసుకోవడం అనే ఇతివృత్తంతో అనేక అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి.

**NSD**

-------------------

**TRIPTI::JAIRAJ** **MP-I**
**04.03.2025**

**JAISHANKAR-UK**

External Affairs Minister Dr. S. Jaishankar will embark on an official visit to the United Kingdom and Ireland today. During the visit, the External Affairs Minister will hold discussions with his counterpart, Foreign Secretary David Lammy, and will meet several other dignitaries. According to the External Affairs Ministry, India and the UK share a Comprehensive Strategic Partnership, and the bilateral relations have strengthened across diverse areas, including defense, security, trade, economy, health, education, and people-to-people ties.

During his two-day visit to Ireland, Dr. Jaishankar will meet with his Irish counterpart Simon Harris and other dignitaries. He will also meet with members of the Indian community. India and Ireland share friendly bilateral relations based on shared democratic values, cultural ties, and growing economic engagements.<<>>

**<><> CB/BHUPENDRA/0518**

**TRIPTI::JAIRAJ** **MP-I**
**04.03.2025**

**PM-WEBINAR**

Prime Minister Narendra Modi will participate in three Post- Budget

webinars via video conferencing today. These webinars are being held on MSME as an Engine of Growth, Manufacturing, Exports and Nuclear Energy Missions, and Regulatory, Investment and Ease of doing business Reforms. He will also address the gathering on the occasion.

Our correspondent reports, the webinars will provide a collaborative platform for government officials, industry leaders, and trade experts to deliberate on India's industrial, trade, and energy strategies. The discussions will focus on policy execution, investment facilitation, and technology adoption, ensuring seamless implementation of the Budget's transformative measures. Private sector experts, industry representatives, and subject matter specialists will be part of the webinar to align efforts and drive impactful implementation of Budget announcements.

**<><>CB/ANAND/0438**

**TRIPTI::JAIRAJ MP-I**

**04.03.2025**

**MORN. PM BELGIUM PRINCESS**

Princess Astrid of Belgium who is on a visit to India, will call on Prime Minister Narendra Modi in New Delhi today. She is on a visit till the 8th of this month. Princess Astrid along with Belgium Defence Minister Theo Francken met Defence Minister Rajnath Singh yesterday. They discussed ways and means to enhance defense industrial cooperation between the two countries. The Defence Minister welcomed Belgian investments in the defense sector. He suggested that Belgian companies can play an important role by expanding their footprint in India and integrating Indian vendors into their supply chains. The two countries also agreed to explore an institutionalized defense cooperation mechanism. <><><>

**CB/BHANU/ANAND/0508**

**TRIPTI MP-II**

**04.03.2025**

**MORN. BOLIVIA-KILLED**

In Bolivia, at least 31 people were killed in a road accident when a truck traveling on a highway collided with a bus in the morning hours

yesterday. Confirming the death toll, police spokesperson Limbert Choque said another 22 people suffered injuries. He said, the bus skidded off the road after collision adding that the driver of the truck has been arrested. Cause of the accident is under investigation. <<<>>>

**<><><>SJA/NET/0515**

**SJA:MS NP-I 03.03.2025**

**WORLD HEARING DAY (MUMBAI METRO)**

Ali Yavar Jung National Institute of Speech and Hearing Disabilities observed World Hearing Day in Mumbai on Monday. Accordingly, numerous awareness events under this year's theme, 'Changing mindsets: Empower yourself to make ear and hearing care a reality for all' are being held. These include campaigns on noise induced hearing loss for Traffic police and hearing assessment for inmates of old age homes. According to the World Health Organisation, approximately 63 million people in India live with significant auditory impairment. Alarmingly, over one billion young people across the globe are at risk of permanent hearing loss due to prolonged exposure to loud sounds from recreational activities such as listening to music and video gaming. According to the institute's director, Dr. Suman Kumar, many cases of hearing loss can be prevented through simple measures like practicing safe listening habits, undergoing regular hearing checkups, supporting individuals with hearing loss through assistive technologies and inclusive policies.

**<><><>C PRARTHNA/NISHA/MUMBAI/MAIL/0231 HRS**

**SJA:MS NP-I 03.03.2025**

**DR.MANMOHAN SINGH TRIBUTE (MUMBAI METRO)**

Both the houses of the Maharashtra Legislature paid rich tributes to former Prime Minister Manmohan Singh, who passed away in December last year. In the assembly, Speaker Rahul Narvekar introduced the motion of condolence while the same was done by Chairman Ram Shinde in the council. In his assembly, Mr. Narvekar recalled Dr. Singh as a renowned economist who ushered economic liberalization and promoted foreign investment. He added that while Dr. Singh's policies gave new direction to business and industry in India, his people connect was made stronger through introduction of schemes like Mahatma Gandhi National Rural Employment Guarantee Scheme, Right to Information Act, Right to

Education Act and Food Security Act. On the first day of the Budget session, both the houses also paid homage to their former members who passed away recently. A two minute silence was observed to honour their memory.

**<><><>C PRARTHNA/NISHA/MUMBAI/MAIL/0230 HRS**

**SJA NP-I**

**03.03.2025**

**DEFENCE- REPORT**

Defence Secretary Rajesh Kumar Singh presented the report of the Empowered Committee for Capability Enhancement of the Indian Air Force (IAF) to Defence Minister Rajnath Singh in New Delhi today. The Committee has identified key thrust areas and made recommendations for implementation in the short, medium and long-term to achieve the desired capability enhancement goals of the IAF.The report also underscores the need for impetus to enhance 'Aatmanirbharta' in the Aerospace domain. Mr Rajnath Singh appreciated the work of the Empowered Committee and directed that the recommendations one to be followed up in a time bound manner.

**<><>Anand 2215 HRS**

**GAURAV EP-I**

**03.03.2025**

**JAN AUSHADHI DIWAS**

On the third day of the weeklong celebrations of Jan Aushadhi Diwas, Various activities were conducted across the country to spread the message of Jan Aushadhi to make the upcoming generation aware about the Pradhan Mantri Bhartiya Janaushadhi Pariyojana (PMBJP).The day celebrated with the participation of Bal Mitras in 30 major cities across 30 States.Through these activities children were made aware with the knowledge of quality generic medicines which are being sold through Jan Aushadhi Kendra. The children were also distributed nutraceutical products like Poshan. Presently, more than 15 thousand Jan Aushadhi Kendras have been opened across the country covering all the districts of the country. Under the scheme, the Government has set a target to open 25 thousand Jan Aushadhi Kendras by 31st March, 2027 across the country.

**<><> Anand 2105 HRS**

**GAURAV** **EP-I**
**03.03.2025**

## PREZ-ALUMNI MEET

A group of alumni, eminent personalities, and contributors to corporate social responsibility called on President Droupadi Murmu at the Rashtrapati Bhavan today. On the occasion, the President said that the real wealth of nations lies in its people. The President added that, along with excellence, social inclusion and sensitivity should also be essential aspects of our education system. President Murmu told them that they are role models for younger generations, as when successful people like them demonstrate generosity, younger people are likely to follow their example.

**<><><>PRIYA/ANAND/2051 HRS**

**TRIPTI** **MP-II** **04.03.2025**

## CRICKET- ICC CHAMPIONS TROPHY

In the ICC Champions Trophy Cricket, India and Australia will clash in the first semifinal in Dubai, this afternoon. The Match is scheduled to begin at 2.30 pm IST.

The Indian bowling has been a strong point for India so far in the tournament as the spinners have been able to justify their selection in the squad. After convincing wins against Bangladesh and Pakistan, New Zealand proved to be a good test for India in the end. The Men in Blue defeated New Zealand by 44 runs in their final league match in Dubai on Sunday. With this win, India topped Group A after winning all three of their group-stage matches.

On the other hand Australia, have shown that their inexperienced side can step up as there have been some great performances. The likes of Josh Inglis, Alex Carey and Adam Zampa have continued their fine form as Steve Smith's captaincy has got them into another semi-finals of a major tournament.

The second semi-final of the tournament will be held tomorrow between New Zealand and South Africa in Lahore. The final will be held on Sunday.

**<<<>>> MAYUR/NET/0623**